క్రీడాకారులు అత్యున్నతస్థాయిలో రాణించాలి

- ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్‌రెడ్డి



ప్రశంసా పత్రాలు అందజేస్తున్న ఎమ్మెల్యే శ్రీనివాస్‌రెడ్డి

మహబూబ్‌నగర్ అర్బన్, మే 20: క్రీడాకారులు అత్యున్నత స్థాయిలో రాణించి జిల్లాకు మంచి పేరు తేవాలని మహబూబ్‌నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. సోమవారం మహబూబ్‌నగర్ జిల్లా కేంద్రంలోని దొడ్డలోనిపల్లి క్రీడామైదానంలో మహబూబ్‌నగర్ క్రికెట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన క్రికెట్ వేసవి ఉచిత శిక్షణ శిబిరం ముగింపు సమావేశానికి ఆయన హాజరై మాట్లాడారు. ప్రతి క్రీడాకారుడికి ఓ గోల్ ఉంటుందని, విద్యార్థులు క్రికెట్‌పై ఉన్న మమకారంతో కొన్నిరోజులుగా మీ విలువైన సమయాన్ని కేటాయిస్తూ శిక్షణ పూర్తి చేసి, స్థాయిని పెంచుకున్నారన్నారు. మరింత మెరుగుపడేలా క్రీడాకారులకు నిపుణుల చేత శిక్షణ ఇప్పిస్తామన్నారు. ఈ మైదానాన్ని హైదరాబాద్ హెచ్‌సీఏ స్థాయిలో అభివృద్ధి చేస్తామని చెప్పారు. అనంతరం శిక్షణ పొందిన విద్యార్థులకు ప్రశంసా పత్రాలు అందజేశారు. కార్యక్రమంలోమున్సిపల్ చైర్మన్ ఆనంద్‌గౌడ్, మనోహర్‌రెడ్డి, రాజశేఖర్, సురేశ్, కృష్ణమూర్తి, కౌన్సిలర్ పాపారాయుడు, కోచ్ అబ్దుల్లా, బాలకృష్ణ, మన్నన్ పాల్గొన్నారు.

జ్యోతిరెడ్డి ఉన్నత శిఖరాలకు ఎదగాలి

హాకీ క్రీడాకారిణి జ్యోతిరెడ్డి ఉన్నత శిఖరాలకు ఎదగాలని మహబూబ్‌నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్‌రెడ్డి ఆకాంక్షించారు. తెలంగాణ రాష్ట్రం నుంచి తొలిసారిగా భారత హాకీ జట్టుకు ఎంపికైన అమెను హైదరాబాద్ ఎల్‌బీ స్టేడియంలోపుష్పగుచ్ఛం అందించి శుభాకాంక్షలు తెలిపారు.

బీరప్ప బండారు మహోత్సవంలో ఎమ్మెల్యే

బీరప్ప బండారోత్సవంలో పాల్గొన్న ఎమ్మెల్యే శ్రీహరి

మక్తల్ టౌన్/ఊట్కూర్, మే 20: గొల్లకురుమ యాదవుల ఆరాధ్య దైవం బీరప్ప బండారు మహోత్సవ కార్యక్రమంలో మక్తల్ ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి పాల్గొని బండారు వేశారు. మక్తల్ మండలంలోని లింగంపల్లిలో కురువ బీరప్ప ఆలయం వద్ద ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే వాకిటి శ్రీహరిని కురువ కులస్తులు శాలువాతో ఘనంగా సత్కరించారు. అలాగే కొల్లంపల్లి ఖతాల్ హుసేని దర్గాను మక్తల్ ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి దర్శించుకొని ప్రత్యేక ప్రార్థనలు చేశారు. మతపెద్దలు ఆయనను ఆహ్వానించి సత్కరించారు. కార్యక్రమంలో పేట మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ వేణుగోపాల్, మాజీ ఎంపీపీ చంద్రకాంత్‌గౌడ్, మహ్మద్ గౌస్, జలీల్ పాల్గొన్నారు. కార్యక్రమంలో నాయకులు మల్లప్ప, నర్సింహులు ఉన్నారు.

మద్దిగట్లలో ఎమ్మెల్యే ఎంజేఆర్

భూత్పూర్, మే 20: మండలంలోని మద్దిగట్లలో బీరప్ప బోనాల పండుగలో ఎమ్మెల్యే మధుసూదన్‌రెడ్డి పాల్గొన్నారు. పసుపు బండారు వేసి ప్రత్యేక పూజలు చేశారు. కార్యక్రమంలో ఎంపీపీ శేఖర్‌రెడ్డి, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు కేశిరెడ్డి శ్రీనివాస్‌రెడ్డి, మాజీ సర్పంచులు పాల్గొన్నారు.

మిత్రుడికి ఆర్థిక సాయం

మహబూబ్‌నగర్ మెట్టుగడ్డ, మే 20 : 10వ బెటాలియన్ బీచుపల్లి బ్యాచ్‌కు చెందిన హెడ్‌కానిస్టేబుల్ శ్రీనివాస్ అనారోగ్యంతో ఉన్నాడని తెలియడంతో, తోటి బ్యాచ్ పోలీసులు ముందు కు వచ్చి ఆర్థిక సహాయం చేశారు. సోమవారం మహబూబ్‌నగర్ జిల్లా కేంద్రంలోని జోగులాంబ జోన్ 7 కార్యాలయంలో డీఐజీ ఎల్.ఎస్ చౌహాన్ చేతులమీదుగా రూ.1.20లక్షల చెక్కును శ్రీనివాసులకు అందజేశారు. 1995 బ్యాచ్‌కు చెందిన శ్రీనివాసులు రెండేండ్ల కిందట పక్షవాతం బారినపడి విధులకు వెళ్లలేకపోయాడు. ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటుండడంతో ఉమ్మడి ఏపీకి చెందిన బ్యాచ్ పోలీసులు అందరూ కలిసి ఆర్థిక సహాయం అందజేశారు. ఈ సందర్భంగా డీఐజీ మాట్లాడుతూ మిత్రుడి గురించి ఆలోచించి ఆదుకునేందుకు ముందుకురావడం సంతోషంగా ఉందన్నారు. 10వ బెటాలియన్ బృందాన్ని అభినందించారు. కార్యక్రమంలో ఇంతియాజ్, రాంగోవర్ధన్, గోపాల్, నజీర్ పాల్గొన్నారు.

గుర్తు తెలియని వ్యక్తి ఆచూకీ లభ్యం

మూసాపేట, మే 20: అడ్డాకుల మండలంలోని కాటవరం స్టేజీ వద్ద ఆదివారం రాత్రి వ్యక్తి ఆచూకీ లభించినట్లు ఎస్సై శ్రీనివాస్ తెలిపారు. ఆ వివరాలు.. కాటవరం స్టేజీ వద్ద ఆదివారం గుర్తు తెలియని వ్యక్తిని, గుర్తు తెలియని వాహనం ఢీకొనడంతో మృతి చెందాడు. మృతుడు ఉత్తరప్రదేశ్ రాష్ట్రం సంబల్ ప్రాంతానికి చెందిన వసీం (43)గా గుర్తించారు. లారీ క్లీనర్‌గా పనిచేసేవాడని, భార్య, ఇద్దరు పిల్లలు ఉన్నట్లు వసీం సోదరుడు నసీం ఫిర్యాదులో పేర్కొన్నాడు. కేసు నమోదు చేశామని ఎస్సై తెలిపారు.

పేరపల్లలో న్యాయ విజ్ఞాన సదస్సు

నారాయణపేటరూరల్, మే 20: జిల్లా న్యాయసేవా సంస్థ లీగల్ సర్వీసెస్ అథారిటీ ఆధ్వర్యంలో సోమవారం పేట మండల పేరపల్లలో అసంఘటిత రంగంలోని కార్మికులకు న్యాయ విజ్ఞాన సదస్సు నిర్వహించారు. కార్యక్రమానికి పబ్లిక్ ప్రాసిక్యూటర్ సురేశ్‌కుమార్ హాజరై చట్టాలపై అవగాహన కల్పించారు. అనంతరం లీగల్ ఎయిడ్ కౌన్సిల్ లక్ష్మీపతిగౌడ్, నాగేశ్వరి మాట్లాడుతూ ప్రజలు చట్టాలపై అవగాహన ఉన్నప్పుడే తమ హక్కులను నిర్భయంగా పొందుతారని తెలిపారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి అంజి, ఏఈవో ప్రసాద్, గ్రామ పోలీస్ అధికారి కతలయ్య పాల్గొన్నారు.

ధాన్యం కొనుగోళ్లు వేగవంతం చేయాలి

- కొన్నవి మిల్లులకు తరలించాలి
- పాఠశాలల ప్రారంభానికి ముందే స్కూల్ యూనిఫాం అందించాలి
- వర్షాకాలం సమస్యలపై ముందస్తు ప్రణాళిక అమలుకు చర్యలు
- మహబూబ్‌నగర్ కలెక్టర్ రవినాయక్

మాట్లాడుతున్న కలెక్టర్ రవినాయక్

మహబూబ్‌నగర్ అర్బన్, మే 20 : కొనుగోలు కేంద్రాల్లో ధాన్యం కొనుగోళ్లను వేగవంతం చేసి, రైతులకు సకాలంలో చెల్లింపులు చేసేలా చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను సోమవారం కలెక్టర్ రవినాయక్ ఆదేశించారు. కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లా అధికారుల సమన్వయ సమావేశం నిర్వహించి, వివిధ శాఖల ద్వారా చేపట్టిన పనులను సమీక్షించారు. వరి ధాన్యం కొనుగోలు కేంద్రాల ద్వారా ధాన్యం సేకరణ, చెల్లింపులు, ఆదర్శ పాఠశాల ద్వారా ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక వసతుల కల్పన, విద్యార్థులకు ఒక జత యూనిఫాం సరఫరాకు కుట్టించడం, పార్లమెంట్, శాసనమండలి ఉపఎన్నిక కౌంటింగ్‌కు ఏర్పాట్లు, పారిశుధ్యం, బయోమెట్రిక్ హాజరు అంశాలపై సమీక్షించి ఆదేశాలు జారీ చేశారు. అలాగే ధాన్యం కొనుగోలు కేంద్రాల ద్వారా కొనుగోలు, చెల్లింపులపై ఆయా శాఖల అధికారులతో సమీక్షించారు. వర్షాలు కురుస్తున్నందున కొనుగోలు కేంద్రాల్లో ధాన్యం తడవకుండా టార్పాలిన్‌లు కావాల్సిన సంఖ్యలో అందుబాటులో ఉంచాలని సూచించారు. ధాన్యం కొనుగోలు చేసిన వెంటనే తూకం వేసిన ధాన్యాన్ని మిల్లులకు పంపించాలని, కొనుగోలు చేసిన వెంటనే ట్యాబ్ ఎంట్రీ చేసి మిల్లు నుంచి ట్రాక్ షీట్ జనరేట్ చేసి రైతులకు చెల్లింపులు చేయాలని, పౌర సరఫరాల శాఖ అధికారులు ట్రాక్‌షీట్ పెండింగ్ లేకుండా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. అలాగే అమ్మ ఆదర్శ పాఠశాలల ద్వారా ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక వసతుల కల్పనకు జిల్లాలో 490పాఠశాలల్లో పనుల ప్రారంభించారని, ఆ పనులు త్వరగా పూర్తి చేయాలని ఆదేశించారు. ఇంజినీరింగ్ అధికారులు, విద్యాశాఖ అధికారులు, ఎంపీడీవోలు, మండల ప్రత్యేక అధికారులు పనుల పూర్తిపై సమీక్షించాలని చెప్పారు. ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు పాఠశాలల ప్రారంభానికి ముందే స్కూల్ యూనిఫాంలు ఒక జత సరఫరా చేసేందుకు చేపట్టిన పనులపై సమీక్షించారు. సీఎం కార్యాలయం నుంచి వచ్చిన ఫిర్యాదులు ఈ నెలాఖరులోగా పరిష్కారం చేయాలని ఆదేశించారు. ప్రజావాణి, ఈ-ఆఫీస్ ఫైళ్లను పెండింగ్ లేకుండా పరిష్కరించాలి ఆదేశించారు. సమావేశంలో అదనపు కలెక్టర్లు శివేంద్రప్రతాప్, మోహన్‌రావు పాల్గొన్నారు.

దరఖాస్తులు పెండింగ్‌లో ఉంచొద్దు

నారాయణపేట టౌన్, మే 20: ప్రజావాణిలో వచ్చిన దరఖాస్తులను పెండింగ్‌లో ఉంచకుండా ఎప్పటికప్పుడు పరిష్కరించాలని కలెక్టర్ శ్రీహర్ష అధికారులను ఆదేశించారు. సోమవారం ప్రజావాణి సందర్భంగా అధికారులతో ఆయన మాట్లాడారు. సీఎం ఆఫీస్ నుంచి వచ్చిన ప్రజాపాలన దరఖాస్తులను అప్‌లోడ్ చేయాలన్నారు. వచ్చిన దరఖాస్తుల్లో పరిష్కారం అయినది, లేనిది దరఖాస్తుదారునికి మెసేజ్ ద్వారా తెలపాలని అన్నారు. ఆర్టీఐ ద్వారా వచ్చిన దరఖాస్తులను వెంటనే పరిష్కరించాలన్నారు. ఉద్యోగులు సకాలంలో విధులకు హాజరు కావాలన్నారు.

టీఎస్ స్థానంలో టీజీగా మార్చాలి..

ప్రభుత్వ వివిధ శాఖలు, ప్రభుత్వ రంగ సంస్థలు, కార్పొరేషన్లు, ఏజెన్సీ పేర్లలో టీఎస్‌కు బదులుగా టీజీగా మార్చాలని కలెక్టర్ శ్రీహర్ష సోమవారం ప్రకటనలో తెలిపారు. తెలంగాణ ప్రభుత్వం ఇప్పటివరకు వాహనాల రిజిస్ట్రేషన్‌లకు మాత్రమే పరిమితమైన టీజీ నిబంధన ఇప్పుడు రాష్ట్ర వ్యాప్తంగా అన్ని అధికారిక వ్యవహారాలకూ వర్తింపజేసేలా ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసిందని, ఇది తక్షణమే అమలులోకి వచ్చిందన్నారు. వెబ్‌సైట్లతో పాటు అన్నిరకాల ఎలక్ట్రానిక్ డాక్యుమెంట్‌లు, లెటర్ హెడ్స్, నోటిఫికేషన్‌లు, నేమ్‌బోర్డులు, రిపోర్టులు అన్నిరకాల వినియోగాలలో ఇకపై టీజీ పదాన్ని వినియోగించాలన్నారు. అన్ని శాఖలు, విభాగాలు మార్పులు చేపట్టిన అంశంపై ఈనెల 26 లోగా నివేదికలు సమర్పించాలని ఆదేశించారు.

సివిల్ సమస్యలు కోర్టులో పరిష్కరించుకోవాలి

నారాయణపేట, మే 20 : సివిల్ సమస్యలు కోర్టులో పరిష్కరించుకోవాలని డీఎస్పీ లింగయ్య అన్నారు. సోమవారం డీఎస్పీ కార్యాలయంలో నిర్వహించిన ప్రజావాణికి మొత్తం నాలుగు ఫిర్యాదులు అందాయి. బాధితుల నుంచి నేరుగా ఫిర్యాదులు స్వీకరించిన ఆయన, వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఫిర్యాదులను పెండింగ్‌లో ఉంచకుండా వెంటనే పరిష్కరించాలని సంబంధిత పోలీసు అధికారులను ఫోన్‌లో ఆదేశించారు. కుటుంబ తగాదాలకు సంబంధించి కౌన్సెలింగ్ ఇవ్వాలన్నారు.

అభివృద్ధి పనులు పరిశీలన

ఊట్కూర్, మే 20: మండలకేంద్రంతో పాటు బిజ్వారం, మొగ్దుంపూర్, తిమ్మారెడ్డిపల్లి తాండను సోమవారం ఎంపీడీవో ధనుంజయగౌడ్ సందర్శించి అభివృద్ధి పనులను పర్యవేక్షించారు. స్థానిక జెడ్పీ బాలికల ఉన్నత పాఠశాలలో అమ్మ ఆదర్శ పాఠశాల పనులను పరిశీలించారు. జూన్ మొదటి వారం నాటికి పనులు పూర్తి చేయాలని ఆదేశించారు. బిజ్వారం, మొగ్దుంపూర్‌లో సెగ్రిగేషన్ షెడ్డును సందర్శించి తడి, పొడిచెత్తతోఎరువుల తయారీని పర్యవేక్షించారు. ఆయా గ్రామాల్లోని నర్సరీల్లో అందుబాటులో ఉన్న మొక్కలను పరిశీలించి, సిబ్బందికి తగు సూచనలు చేశారు. జూన్‌లో మొక్కల పంపిణీ చేపట్టేందుకు సిద్ధంగా ఉంచాలన్నారు. కార్యక్రమంలో సూపరింటెండెంట్ కొండన్న, సీనియర్ అసిస్టెంట్ శ్రీనివాస్‌రెడ్డి, పీఆర్ ఏఈ జగత్‌చంద్ర శివయ్య పాల్గొన్నారు.

పరుగులో బంగారు పతకం

దామరగిద్ద, మే 20: మండల కేంద్రానికి చెందిన యువకుడు ఊదరి శ్రీకాంత్ 400 మీ టర్ల పరుగు పోటీలో బంగారు పతకం గెలుపొందారు. ఈనెల 18 నుంచి 21వ తేదీ వరకు ఢిల్లీలో నిర్వహిస్తున్న పోటీల్లో అండర్-19 విభాగంలో పాల్గొని ప్రతిభ కనబరిచాడు. ఈ సందర్భంగా గ్రామస్తులు శ్రీకాంత్‌ను అభినందించారు.

బాల్యవివాహాలను అరికట్టాలి

- నారాయణపేట కలెక్టర్ శ్రీహర్ష

సఖీ కేంద్రంలో వివరాలు తెలుసుకుంటున్న కలెక్టర్ శ్రీహర్ష

నారాయణపేట టౌన్, మే 20: బాల్యవివాహాలను అరికట్టాలని, ప్రోత్సహించే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ శ్రీహర్ష అధికారులను ఆదేశించారు. సోమవారం పట్టణంలోని సఖీ కేంద్రాన్ని ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా కేంద్రానికి వచ్చిన ఫిర్యాదులు -కేంద్రం ద్వారా చూపిన పరిష్కారాల గురించి, పోక్సో, లైంగిక వేధింపుల కేసుల గురించి, జిల్లా చైల్డ్ ప్రొటెక్షన్ హెల్ప్‌లైన్‌కు వచ్చిన ఫిర్యాదుల వివరాలు తెలుసుకున్నారు. బాల్యవివాహాల నివారణకు చేపడుతున్న చర్యలపై ఆరా తీశారు. కేంద్రానికి వచ్చే బాధితులకు సత్వర న్యాయం జరిగేలా చూడాలని నిర్వాహకులకు సూచించారు. హెల్ప్‌లైన్‌కు వచ్చే కాల్స్‌పై అలసత్వం చూపరాదన్నారు. కార్యక్రమంలో డీడబ్ల్యూవో నరసింహరావు, సఖి కేంద్రం నిర్వాహకులు క్రాంతిరేఖ, లీగల్ కౌన్సిలర్ రమాదేవి, చైల్డ్ హెల్ప్‌లైన్ అధికారి తిరుపతయ్య పాల్గొన్నారు.

పాఠశాలల పనులు పూర్తి చేయాలి

- అదనపు కలెక్టర్ ప్రతాప్

పాఠశాలను పరిశీలిస్తున్న అదనపు కలెక్టర్ ప్రతాప్

హన్వాడ, మే 20: అమ్మ ఆదర్శ పాఠశాలలకు ఎంపికైన పాఠశాల్లో చేపట్టిన అభివృద్ధి పనులను త్వరగా పూర్తి చేయాలని అదనపు కలెక్టర్ ప్రతాప్ అన్నారు. సోమవారం మండలంలోని పెద్దదుపల్లి, పుల్పోనిపల్లిలో ప్రభుత్వ పాఠశాలలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పాఠశాల పనులు నామమాత్రంగా కొనసాగిస్తే చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. వచ్చే నెల పాఠశాలలు ప్రారంభంకానున్న తరుణంలో పనులు త్వరగా పూర్తి చేయాలని, సంబంధిత అధికారులను ఆదేశించారు. చిన్న చిన్న మరమ్మతులు ఉంటే వెంటనే చేపట్టాలన్నారు. అధికారులు ప్రతిరోజు పర్యవేక్షణ చేపట్టాలన్నారు. ప్రభుత్వం పాఠశాలలపై ప్రత్యేక దృష్టి పెట్టిందన్నారు. కార్యక్రమంలో ఎంఈవో రాజు నాయక్, ఎంపీడీవో యశోదమ్మ, ఏపీవో హైమావతి, సీసీ జయమ్మ తదితరులు పాల్గొన్నారు.

శ్రీకాంత్ హత్య కేసులో ప్రభుత్వ ఉద్యోగిని అరెస్టు చేయాలి

- రాజకీయ పలుకుబడితో తప్పించే యత్నం
- ఎస్పీని కలిసిన కులసంఘాల నాయకులు

ఎస్పీకి ఫిర్యాదు చేస్తున్న కులసంఘాల నాయకులు

మహబూబ్‌నగర్ మెట్టుగడ్డ, మే 20: ఆరు రోజుల కిందట బీరు విషయంలో జరిగిన గొడవ ఘటనలో శ్రీకాంత్‌యాదవ్‌ను హత్యచేసిన నిందితుల్లో ప్రభుత్వ ఉద్యోగి (మహబూబ్‌నగర్ మున్సిపాలిటీ) బీచు రఘుపతిరెడ్డిని వెంటనే అరెస్టు చేయాలని కుల సంఘాల నాయకులు ఎస్పీ హర్షవర్ధన్‌ను కోరారు. సోమవారం జిల్లా పోలీసు కార్యాలయంలో ఎస్పీని కలిసి ఫిర్యాదు చేశారు. శ్రీకాంత్ యాదవ్‌పై దాడిచేసిన ఘటనలో రఘుపతిరెడ్డి సీసీ పుటేజీలో ఉన్నాడని, అయినప్పటికీ అతని తండ్రి డోకూర్ సర్పంచ్ కావడంతో తన రాజకీయ పలుకుబడిని ఉపయోగించి పరారీలో చూపుతున్నారని, బయటనుంచి ఆంటీస్పెటరీ బెయిల్‌కు ప్రయత్నం చేస్తున్నారని ఆరోపించారు. బెయిల్ రాకుండా పోలీసులు చర్యలు తీసుకోవాలని కోరారు. రఘుపతిరెడ్డిని వెంటనే ఉద్యోగం నుంచి తొలగించాలని, అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో బాధిత కుటుంబ సభ్యులు హెచ్‌ఆర్‌సీకి వెళ్లి న్యాయం కోసం పోరాడతామని పేర్కొన్నారు. ఎస్పీని కలిసిన వారిలో దళిత సంఘం నాయకులు గడ్డమీది గోపాల్, రాకేశ్ పటేల్, యాదవ్ సంఘం నాయకులు నాచ శ్రీనివాస్ యాదవ్, చందు యాదవ్ ఉన్నారు.

రైలు కిందపడి వ్యక్తి మృతి

మహబూబ్‌నగర్ మెట్టుగడ్డ, మే 20: రైలు కిందపడి గుర్తుతెలియని వ్యక్తి మృతిచెందిన ఘటన సోమవారం చోటుచేసుకున్నది. ఆ వివరాలు.. మహబూబ్‌నగర్ రూరల్ మండలం మన్యంకొండ రైల్వేస్టేషన్ ప్రాంతంలో సోమవారం రాయిచూర్ రైలు ఢీకొట్టడంతో గుర్తు తెలియని వ్యక్తి తలకు బలమైన గాయాలై అక్కడికక్కడే మృతిచెందాడు. గమనించిన రైల్వే అధికారులు రైల్వే ఎస్సైకి సమాచారం ఇవ్వగా, వారు వెంటనే ఘటనా ప్రాంతానికి వెళ్లి చూడగా, అతని వద్ద ఎలాంటి వివరాలు లభించలేదు. ఈ మేరకు పోలీసులు మృతదేహాన్ని ప్రభుత్వ జనరల్ దవాఖాన మార్చురీకి తరలించారు.

ఇంటర్ పరీక్షలు సజావుగా నిర్వహించాలి

- డీఐఈవో శ్రీధర్‌సుమన్

మాట్లాడుతున్న డీఐఈవో శ్రీధర్‌సుమన్

పాలమూరు, మే 20 : ఈనెల 24 నుంచి జూన్ 1వ తేదీ వరకు నిర్వహించనున్న ఇంటర్ సప్లిమెంటరీ పరీక్షలను బోర్డు ఆదేశాల మేరకు ప్రశాంత వాతావరణంలో సజావుగా నిర్వహించాలని జిల్లా ఇంటర్మీడియట్ అధికారి డా.శ్రీధర్‌సుమన్ ఆదేశించారు. సోమవారం స్థానిక ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాలలో పరీక్షల నిర్వహణపై చీఫ్ సూపరింటెండెంట్లు, అడిషనల్ సీఎస్, డిపార్ట్‌మెంట్ అధికారులు, కస్టోడియన్లకు పూర్తిస్థాయి శిక్షణ కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలో 21పరీక్ష కేంద్రాల్లో మొదటి సంవత్సరం 6,585, రెండో సంవత్సరం 3,719మంది, మొత్తం 10,304 మంది విద్యార్థులు పరీక్షకు హాజరవుతున్నారని తెలిపారు. ఉదయం 9 నుంచి మధ్యాహ్నం 12గంటల వరకు, మధ్యాహ్నం 2:30 నుంచి 5:30గంటల వరకు నిర్వహించనున్నట్లు తెలిపారు. ప్రతి పరీక్ష కేంద్రం వద్ద పోలీసు బందోబస్తు ఏర్పాటు చేయాలని చెప్పారు. గ్రామాల నుంచి వచ్చే విద్యార్థులు సకాలంలో పరీక్ష కేంద్రాలకు చేరుకునేందుకు ఆర్టీసీ అధికారులు ప్రత్యేక బస్సులను ఉదయం 7 గంటల నుంచి అందుబాటులో ఉంచాలని చెప్పారు. పరీక్ష కేంద్రాల వద్ద 144సెక్షన్ అమలు చేయాలని, జిరాక్స్ సెంటర్లను మూసి ఉంచేలా చర్యలు తీసుకోవాలని చెప్పారు. పరీక్ష కేంద్రాల్లో పరిశుభ్రత, తాగునీరు, మరుగుదొడ్లు ఏర్పాటు చేయాలని, వైద్య అధికారులు సహాయంతో ఫస్ట్ ఎయిడ్ సెంటర్‌లు ఏర్పాటు చేయాలని సూచించారు. మొబైల్ యాప్ ద్వారా గైర్హాజరైన విద్యార్థుల సమాచారం బోర్డుకు పంపడానికి TSBIE M- SERVICES APP వినియోగాన్ని తెలిపారు. కార్యక్రమంలో డీఈసీ సభ్యులు ఉమామహేశ్వర్, రవీందర్, చీఫ్ సూపరింటెండెంట్లు,డిపార్ట్‌మెంట్ అధికారులు ఉన్నారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

WANTED

★ఒమేగా హోంకేర్ నందు వృద్ధులను, పేషెంట్స్‌ను, పిల్లలను చూసుకొనుటకు, ఇంటిపని, వంటపని చేయుటకు వర్కర్స్, నర్సులు కావలెను. ఉచిత వసతి, భోజనం. జీతం: 20K. Ph: 8977639662 / 8977639663.
NT-327714-All

ప్రకటన

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

To Book your Classified
4 lines Advt
Rs. 200/-
Only (B/W)
Additional Line
50/- Only
For Advertisement Enquiry
Please Contact...
9182777641
9182777654
9182777794

నకిలీ విత్తనాలు అమ్మితే కఠిన చర్యలు

జడ్చర్ల : పతనిఖీలు నిర్వహిస్తున్న గోపీనాథ్

మరికల్, మే 20: మండలంలోని విత్తన డీలర్ల దుకాణాలను జిల్లా వ్యవసాయ అధికారి జాన్ సుధాకర్ సోమవారం తనిఖీ చేశారు. అనంతరం మాట్లాడుతూ విత్తన షాపుల డీలర్లు బీజీ-3 పత్తి విత్తనాల ను విక్రయించవద్దన్నారు. ఎరువు లు, విత్తనాలను తగు మొత్తంలో అందుబాటులో ఉంచుకోవాలని సూచించారు. రైతులకు ఎటువంటి ఇబ్బంది కలుగకుండా చూడాలని ఆదేశించారు. నకిలీ విత్తనాలు రైతులకు అమ్మితే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

జడ్చర్లలో..

జడ్చర్ల, మే 20 : జడ్చర్లలోని విత్తన దుకాణాల్లో జడ్చర్ల మండల వ్యవసాయశాఖ అధికారి గోపీనాథ్ తనిఖీలు నిర్వహించారు. వానకాలం సీన్ ప్రారంభమవుతుండడంతో విత్తన దుకాణాల్లో నకిలీవిత్తనాలు, బీటీ 3విత్తనాల విక్రయాలు జరుగుతాయనే ఉద్దేశంతో అధికారులు విత్తన దుకాణాల్లో తనిఖీలు నిర్వహించారు. సోమవారం జడ్చర్ల పట్టణంలోని మనగ్రోమోర్, చందన, విఘ్నేశ్వర, సింధు, తదితర విత్తన దుకాణాల్లో గోపినాథ్ తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా స్టాక్‌రిజిస్టర్, ఇన్వాయిస్, స్టాక్ ఎంతుందనేది పరిశీలించారు. అనంతరం మాట్లాడుతూ రైతులు విత్తనాలు తీసుకునే సమయంలో విత్తనాలు నకిలీ విత్తనాలను గమనించి కొనుగోలు చేయాలని సూచించారు. ఎంఆర్‌పీ ధరల విత్తనాలు అమ్మాలని సూచించారు. అదేవిధంగా గ్రామాల్లో ఎవరైనా నకిలీవిత్తనాలు, లూస్ విత్తనాలు అమ్ముతుంటే తమ దృష్టికి తీసుకువస్తే వారిపై చర్యలు తీసుకుంటామని తెలిపారు.

భూత్పూర్‌లో..

భూత్పూర్, మే 20: నాణ్యతలేని విత్తనాలను విక్రయించరాదని వ్యవసాయ శాఖ ఏడీఏ యశ్వంత్‌రావు చెప్పారు. సోమవారం మండలంలోని పత్తి విత్తనాల దుకాణాలను పరిశీలించారు. విత్తనాల నిల్వలు, ధరలు పరిశీలించారు. రైతులకు విత్తనాలు విక్రయించి రసీదును తప్పకుండా ఇవ్వాలని చెప్పారు. రైతులు రసీదును ఏడాదిపాటు భద్రపరుచుకోవాలని సూచించారు. విత్తనాలు మొలకెత్తకనప్పుడు బిల్లు ఉంటేనే అధికారికంగా చర్యలు తీసుకునేందుకు వీలవుతుందని అన్నారు. కార్యక్రమంలో ఏవో మురళీధర్ ఉన్నారు.

మహిళలకు ఉచిత శిక్షణ

జడ్చర్లటౌన్, మే 20 : జన్ శిక్షణ సంస్థాన్ మహబూబ్‌నగర్ ఆధ్వర్యంలో మహిళలకు ఉచితంగా టైలరింగ్, మగ్గం, బ్యూటిషియన్ కోర్సు శిక్షణ ఇవ్వనున్నట్లు నిర్వాహకురాలు ఆలీయాబేగం తెలిపారు. ఆయా కోర్సుల్లో శిక్షణ పొందిన వారికి ప్రభుత్వ గుర్తింపు సర్టిఫికెట్లను అందజేయనున్నట్లు తెలిపారు. ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా శిక్షణ శిబిరాలను నిర్వహించనున్నట్లు ఆమె పేర్కొన్నారు. ఆసక్తి గల మహిళలు 9177567816 నెంబర్‌ను సంప్రదించి వివరాలు తెలుసుకోవాలని ఆమె సూచించారు.

23న జిల్లాస్థాయి అథ్లెటిక్స్ జట్ల ఎంపికలు

నారాయణపేట, మే 20: పట్టణంలోని మినీ స్టేడియంలో ఈనెల 23 న అండర్ 10, 12, 14, 16, 20 విభాగాల్లో జిల్లా స్థాయి అథ్లెటిక్స్ జట్ల ఎంపికలు నిర్వహిస్తున్నట్లు అథ్లెటిక్స్ అసోసియేషన్ జిల్లా ప్రధాన కార్యదర్శి రమణ సోమవారం ప్రకటనలో తెలిపారు. ఎంపికైన జట్టు జూన్ 6, 7తేదీల్లో హన్మకొండలో నిర్వహించనున్న రాష్ట్ర స్థాయి అంతర్ జిల్లాల అథ్లెటిక్స్ పోటీల్లో పాల్గొంటారని తెలిపారు. ఆసక్తి గల క్రీడాకారులు కుల, జనన ధ్రువపత్రాలు, ఎస్సెస్సీ మెమోతో ఉదయం 7గంటల వరకు హాజరు కావాలని తెలిపారు.

ధన్వాడ దవాఖాన స్థాయి పెంచాలి

ధన్వాడ మే 20: నాలుగు మండలాలకు కూడలిగా ఉన్న ధన్వాడ ప్రభుత్వ దవాఖానలో పడకల స్థాయిని 30కి పెంచాలని మాజీ వైస్ ఎంపీపీ రామచంద్రయ్య, ఎంపీటీసీ గోవర్ధన్‌గౌడ్, మాజీ ఎంపీటీసీ శ్రీనివాస్ గౌడ్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సోమవారం వారు ధన్వాడలో విలేకరులతో మాట్లాడుతూ గతంలో నారాయణపేట, కోయిలకొండ మండలాలు ఊట్కూరు మండలం ధన్వాడ పీహెచ్‌సీ పరిధిలో ఉండేవని, మండలాల పునర్విభజన తర్వాత ధన్వాడ దవాఖాన స్థాయిని తగ